 


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 21 మే 2025 పేజీలు 10


## యుపిఎస్‌సి మార్గదర్శకాలకు అనుగుణంగా

# పరీక్షను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 25వ తేదిన ఆదివారం రోజున నిర్వహించు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను సాఫీగా,ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోగల సరోజినీనాయుడు వనీతా మహావిద్యాలయంలోని సమావేశ మందిరంలో యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై సూపర్‌వైజర్లు,రూట్ ఆఫీసర్లు,అబ్జర్వర్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షను ఎంతో జాగ్రత్తగా,సాఫీగా,ప్రశాంతంగా నిర్వహించాలని,ఈనెల 25వ తేదిన నిర్వహించనున్న ప్రిలిమినరీ పరీక్షకు హైదరాబాద్ జిల్లాలో 95 పరీక్ష కేంద్రాల్లో 43,676మంది అభ్యర్థులు సివిల్ సర్వీస్ పరీక్ష రాస్తున్నారని ఆయన చెప్పారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పరీక్షను పకడ్బందిగా నిర్వహించాలని, మే,25న

మిగతా 2లో

## అభివృద్ధి పనులు ప్రారంభించాలి

- హేమంత్ కేశవ్ పాటిల్ కు సూచించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి రెడ్డి
- దశలవారీగా పరిష్కారం చేస్తామని జోనల్ కమిషనర్ హామీ



ఎల్బీనగర్ జోన్ ప్రతినిధి,(మేజర్ న్యూస్): యుద్ధప్రాతిపదికన అభివృాఎద్ధి పనులు ప్రారంభించాలని,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి రెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళ వారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో,ఎమ్మెల్యే కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పలు సమస్యలను కమిషనర్ దృాఎష్టి కి తీసుకువెళ్లారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ,ప్రతిపాదనలు చేసిన అన్ని అభివృాఎద్ధి పనులు ఒక్కొక్కటిగా దశలవారీగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కాలని,న్యూ గడ్డి అన్నారం,పీ అండ్ టి కాలనీ రోడ్డులో 2 మీటర్స్ డయా పైప్ లైన్స్ కలపాలని,పాత డ్రైన్స్ లో పేరుకుపోయిన సీల్ట్ తీయాలని తెలిపారు. కొత్తపేట డివిజన్ అంబేద్కర్ బస్తీలో, ఔట్ లైట్ ఏర్పాటు, చంపాపేట డివిజన్ డిఫెన్స్ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎక్కువ

మిగతా 2లో

## జోన్-3 సివర్ నెట్ వర్క్

# ప్రాజెక్టు పనుల పరిశీలన



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :కోర్ సిటీలో మురుగు నీటి వ్యవస్థ ఆధునీకరణ కోసం చేపట్టిన జోన్-3 సీవర్ నెట్ వర్క్ ప్రాజెక్టు పనులతోపాటు షేక్ పేట్ జలమండలి కార్యాలయాన్ని ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహీయుద్దీన్ తో కలిసి సమస్యాత్మకమైన ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్న పనుల్ని పరిశీలించారు.మొదటగా టోలిచౌకి ఫ్లై ఓవర్ ప్రధాన రహదారిలో చేపట్టే టన్నెలింగ్ పనులను ఆటంకాలు కాకుండా ఎలా చేపట్టాలో చర్చించారు. ఈ ప్రధాన రహదారిలో ప్రతినిత్యం రద్దీ ఎక్కువగా ఉండడంతో పనులు చేపట్టడం అంత సులువు కాదని అంచనా వేశారు. దాదావు 8 నుంచి 11 మీటర్ల లోతులో జరిగే టన్నెలింగ్ పనులవల్ల ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా.. వర్షా కాలంలోపే పనులు పూర్తి చేయమని సూచించారు.టన్నెలింగ్ పనులు చేపట్టేటప్పుడు జీహెచ్ఎంసీ, ట్రాన్స్ కో, జలమండలి ట్రాన్స్ మిషన్, ఓ అండ్ ఎం అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్వహిం చాలన్నారు. పనులు చేపట్టే సమయంలో సరైన బారికేడ్లు, రక్షణ పరికరాలను ధరించి భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. పైపు విస్తరణ పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో

మిగతా 2లో

## టంగుటూరి ప్రకాశం పంతులు

# ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః స్వతంత్ర సమరయో ̧దుడు,ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవిత ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్ళాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకా శం పంతులుగారి 69వ వర్థంతి సందర్భంగా అసెంబ్లీ ముందుగల టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగు టూరి ప్రకాశం పంతులుగారి సేవలను కాబోయే తరం గుర్తిం చుకుని, ఆయన ఆశయాలను ముం దుకు తీసుకెళ్ళాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ వాణిదేవి, వ్యవసాయ కమీషన చైర్మన్ కోదం డరెడ్డి, వేణుగోపాలచారి ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

## ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃపిసిసి మాజీ కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని సాహెబ్‌నగర్ లోని శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, రంజిత్‌గౌడ్, మనీష్‌గౌడ్, పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సతీష్, కోటేష్, అభి, నరేందర్, శాండీ, భాను, సోను, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాషవోని కొండల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం మైసిగండి మైసమ్మ ఆలయంలో ఆయన అమ్మావారికి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కొండల్‌ముదిరాజ్‌కి అభినందనలతో ముంచెత్తారు. వారు తెచ్చిన భారీ కేక్‌ను ఆయన చేత కట్ చేయించి తినిపించారు. పార్టీ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, డాక్టర్ ఆలూరి రాజశేఖర్, మాజీ కార్పోరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, కొండల్‌ముదిరాజ్‌కు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కొండల్ సామాజిక సేవలను పలువురు కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జోన్-3 సివర్ నెట్ వర్క్ ప్రాజెక్టు పనుల పరిశీలన

**మొదటి పేజి తరువాయి :**వెంటనే రోడ్డు మరమత్తులు పూర్తి చేయాలని అధికారులకు ఎండీ సూచించారు. అక్కడి నుంచి సమీపంలోని 7 టూంబ్స్ వెళ్లే రహదారిలో చేపట్టే అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ పనులను నివాస గృాఎహాల పటిష్ఠకు ఎలాంటి నష్టం కలగకుండా పనులు ఎలా చెయ్యాలో ప్రతిపాదనలను సమర్పించమని ఎండీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎండీ లైన్స్, పరిసర ప్రాంతాల్లో పురోగతిలో ఉన్న పైపులైన్ విస్తరణ పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే.. వర్షాకాలం సమీపించిన తరుణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా.. పనులు చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఎండీ అశోక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.అంతకుముందు షేక్ పేట్ జలమండలి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ పది సంవత్సరాలక్రితం నిర్మించిన 10 మి.లీ సామార్థ్యం కలిగిన రిజర్వాయర్లను ఇప్పటికి వినియోగంలోకి తీసుకురాకపోవడంపై ఆశ్చర్యం వ్యక్త పరిచారు. వెంటనే రిజర్వాయర్లను వినియోగంలోకి తీసుకుని, ఏయో ప్రాంతాల్లో నీటి సరఫరా చేయవచ్చో సర్వేచేసి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ రిజర్వాయర్లు అందుబాటులో వస్తే షేక్పేట్ పరసర ప్రాంతాలలో నీటి సరఫరా మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. అనంతరం ఎండీ అశోక్రెడ్డి ఆ ప్రాంగణంలోని నీటిశుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్ డైరెక్టర్ అమరేందర్రెడ్డి, సీజీఎంలు వినోద్ భార్గవ, రాజేందర్, జీఎంలు శ్రీను నాయక్, కుమార్, ప్రాజెక్టు, ఓ అండ్ ఎం అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.జోన్-3

★**సీవర్ నెట్ వర్క్ ప్రాజెక్టు:** మూసీనదికి ఉత్తరం వైపున కోర్ సిటీలో సీవరేజి వ్యవస్థ ఆధునికీకరణ కోసం జోన్ - 3 సీవర్ నెట్వర్క్ ప్రాజెక్టు పనులు చేపడుతున్నారు. 4 నియోజకవర్గాల పరిధిలో 33.50 చదరవు కిలో మీటర్ల విస్తీర్ణానికి సంబంధించి రూ.297 కోట్ల వ్యయంతో జోన్ - 3 సీవర్ నెట్వర్క్ ప్రాజెక్టులో మొత్తం 135 కిలోమీటర్ల పొడవైన పైప్లైన్ నిర్మాణాన్ని జలమండలి చేపడుతోంది. నగరంలోని ఓల్డ్ సిటీలో ఉన్న గోషామహల్, నాంపల్లి, కార్వాన్తో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీవరేజి వ్యవస్థను ఆధునికీకరించడానికి ఈ ప్రాజెక్టు చేపట్టింది.

★**ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే ప్రాంతాలు:** టోలిచౌకి, గోల్కొండ, లంగర్హౌజ్, సెవెన్ టూంబ్స్, జూబ్లీహిల్స్(కొంత భాగం), మెహదీపట్నం, నానల్నగర్, ఆసిఫ్ నగర్, విజయ్నగర్ కాలనీ, ఎన్ఎండీసీ కాలనీ, మాసబ్ ట్యాంక్, రెడ్ హిల్స్, లక్డీకవూల్, బజార్ఘాట్, నాంపల్లి, మల్లేపల్లి, బేగంబజార్, తదితర ప్రాంతాలు.

★**ప్రాజెక్టు పురోగతి ..** మొత్తం పైపులైన్ పొడవు 135 కిలోమీటర్లు కాగా.. ఇప్పటి వరకు 133 కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తయింది. ఇందులో 200-300 డయా పైపు లైన్ పనులు పూర్తికాగా, 4 కిలోమీటర్లు ట్రంక్ మెయిన్లు నిర్మాణం పురోగతిలో ఉన్నాయి. 12 ప్రాంతాల్లో 9 మీటర్లు టన్నెలింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

★**ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు:** సీవరేజ్ వ్యవస్థ పరిధి పెరుగుతుంది. ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాల నుంచి 100 శాతం మురుగునీటి సేకరణ జరుగుతుంది.

ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతంలో నాలాల్లోకి, మూసీ నదిలోకి నేరుగా మురుగునీటి ప్రవాహం ఉండదు. ఈ ప్రాంతంలో మెరుగైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది.

# ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుమార్ యాదవ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సంఘం సభ్యుల అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తానని,ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కంటెబోయిన కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అన్నారు. మంగళవారం ఖైరతాబాద్ జైన్ భవన్లో జరిగిన యాదవుల సర్వ సభ్య సమావేశంలో కుమార్ యాదమ్న ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మానుక పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా మారబోయిన వెంకటేష్ యాదవ్, ఏశబోయిన రాజు (సురేష్) యాదవ్, మానుక గంగాధర్ యాదవ్లను ఎంపిక చేశారు. సంఘానికి గౌరవ సలహాదారులుగా మంగళారవు ఆం జనేయులు యాదవ్, కంటెబోయిన వెంకటేష్ యాదవ్, పగడాల మారయ్య యాదవ్, శెట్టి వెం కయ్య యాదవ్, గగనబోయిన కృాఎష్ణ యాదవ్, తదితరులను ఎంపిక చేశామని సమావేశ సమన్వయకర్తలుగా వ్యవహరించిన యాదవ సంఘం హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన మల్లేష్ యాదవ్, ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మంగళారవు మల్లికార్జున్ యాదవ్ లు తెలిపారు. అధ్యక్షుడిగా ఎంపికైన కుమార్ యాదవ్ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో




పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసి యాదవుల సమైఖ్యతకు, అభివృాఎద్ధికి తనవం తు కృాఎషి చేస్తానన్నారు. యాదవులకు శాశ్వతంగా ఒక కార్యాలయం ఏర్పాటుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు.

# శ్రీవారి వాహన వైభవం ఆవిష్కరణ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జల ప్రధాత జిల్లెళ్ల సుబ్బరాయ శాస్త్రి రచన శ్రీవారి వాహన వైభవమ్ వుస్తకావిష్కరణ త్యాగరాయ గానసభ లో జరిగింది.జిల్లెళ్ల ఇందిరా గౌరీ భవాని కృాఎష్ణ కిషోర్ శాస్త్రి - దాక్షాయణి ; చంద్ర శేఖర శాస్త్రి - ప్రసన్న లక్ష్మి చతుర్వేదుల నరసింహ మూర్తి- అనురాధ లు ఈ వేడుకను నిర్వహించారు. సుబ్బరాయ శాస్త్రి జీవితం విశిష్టత పై ప్రసంగించారు.పాపయ్య శాస్త్రీ రామాంజీ సురభి వర్రప్రసాద్ జయరామ్ జగన్ శర్మ ఆంజనేయులు నరసింహా చారి...అతిథులుగా పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**మొదటి పేజి తరువాయి :**నిధులు మంజూరు, బైరామల్ గూడ ఫ్లైఓవర్ క్రింద క్రికెట్ నెట్, బాస్కెట్ బాల్ కోర్ట్ ఏర్పాటు,తెలంగాణ చౌరస్తా వద్ద ట్రాన్స్ఫార్మర్స్ ,వాటర్ ఛాంబర్ జరపాలని, బిల్డింగ్ ముందు ఉన్న మెట్ల తొలగింపు, పైప్ లైన్స్ లింకప్ చేసి వారికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. నాగోల్ నూతన పోలీస్ స్టేషన్ కు ఎకరా ,ప్లే గ్రౌండ్ కోసం 1.02 ఎకరాల స్థలం ఏర్పాటు, ప్లే గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని,హస్తినపురం డివిజన్ పరిధిలోని సాయి తిరుమల ఎంక్లేవ్ వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హిమావురి కాలనీ పార్క్ ,జడ్జెస్ కాలనీ స్థలంలో పార్క్ స్థలం స్వాధీనం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. హయత్ నగర్, ఆన్మగల్ ల్లో,ఎకరం స్థలంలో సీనియర్ సిటిజన్ బిల్డింగ్ కు,రెవెన్యూ శాఖ నుంచి జీహెచ్ఎంసీ ఇప్పించారు. బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని,నాగోల్ డివిజన్ లోని అయ్యప్ప కాలనీ, బండ్లగూడా చెరువు నిండి సిల్ట్ పెరిగి డ్రైన్స్ సమస్య పరిష్కారం చేయాలన్నారు.చెరువులు,కుంటలు,బస్తీలలో స్ప్రేమిషన్ ద్వారా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వర్షపునీరు ఎక్కడ నిలుస్తుందో తెలుసుకొని ఆ డ్రైన్స్ లో సిల్ట్ తీసేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్ట్రీట్ లైట్స్ నిర్వహణ సరిగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాన్సూరాబాద్,చంపాపేట,హస్తినవురంలో ఉన్న పలు సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కారం చేయాలని సూచించారు.ఎల్.బి.నగర్ చౌరస్తా వద్ద బ్యూటిఫికేషన్ పనుల్లో భాగంగా కొన్ని డిజైన్లు అందజేశారు. కామినేని సమీపం లో ఉన్న మహనీయుల విగ్రహాలను ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, నాగోల్ నుంచి ఎల్.బి.నగర్ వరకు వచ్చే మెట్రో రైల్ పనుల్లో భాగంగా ఎల్బీనగర్ చౌరస్తాలో మెట్రో పిల్లర్ ఎక్కడ వరకు వస్తుందో తెలియని కారణంగా,బ్యూటిఫికేషన్ పనులకు అంతరాయం ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత ఉంది కాబట్టి కొంతమేర ఆలస్యం జరుగుతుంది అని తెలిపారు. ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద మళ్ళీ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఎల్.బి.నగర్ చౌరస్తా నుంచి నాగోల్ వరకు ఒక డ్రైన్ వేయడం జరిగింది. ప్రస్తుతం ఎక్కువ కాలనీలు రావడం వల్ల అది సరిపోవడం లేదన్నారు.7 ఫీట్ల డ్రైన్స్ గా మూసి వరకు వెడల్పు చేయాలని, హస్తినావురం చౌరస్తా, బండ్లగూడ లో ట్రాఫిక్ ఇబ్బందులు గుర్తించి నూతన ఫ్లైఓవర్ నిర్మించాలని గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు విన్నవించినట్లు గుర్తు చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణలు అవసరమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృాఎద్ధి కోసం వారు చేస్తున్న కృాఎషిని అభినందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ అశోక్ రెడ్డి, ఈఈ లు. కార్తీక్, శ్రీనివాస్, రమేష్ బాబు, సీపి శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్‌సి మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షను నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :**పేపర్-1 ఉదయం 9.30 గంటలనుంచి 11.30 గంటలవరకు,పేపర్-2 మధ్యాహ్నం 2.30 గంటలనుంచిఇ సాయంత్రం 4.320 గంటలవరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు 30 నిమిషాలముందే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుంద ని,ఏమాత్రం ఆలస్యంగా వచ్చిన ఏట్టి పరిస్థితిలోను అనుమతించరని ఆయన తెలిపారు. ఏలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్ళడానికి అనుమతి లేదని, గుర్తింపు కార్డులేని వారిని ఏవరిని కూడ పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదని,ఏలక్ట్రానిక్ వస్తువులును పరీక్ష కేంద్రంలోకి అనుమతించబదన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంవద్ద జామర్‌ను ఏర్పాటు చేయాలని, పరిశుభ్రమైన టాయిలెట్స్,త్రాగునీరు ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలవద్ద వస్తువుల భద్రతకోసం ఏలాంటి స్టాక్ రూమ్‌లను ఏర్పాటు చేయడంలేదని,ఏవరుకూడా బ్యాగులు,ఏలక్ట్రానిక గూడ్స్‌తోపాటు ఇతర వస్తువులను పరీక్ష కేంద్రానిఇకి తీసుకురావద్దన్నారు. పరీక్ష కేంద్రంలో నిరంతరం విద్యుత్ సరఫరా,మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. వెంకటాచారి ప్రత్యేకంగా యుపిఎస్‌సి పరీక్ష నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్‌ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.వెంకటాచారి, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి. తేజావత్ రాందాస్,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి,తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్‌తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా, బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశానికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం సమాజానికి చెందిన నాయకులు, మత పెద్దలను హాజరయ్యారు. బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశం డిఐ, ఎస్ఐలు ఇతర అధికారులతో కలిసి శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా వేడుకలు జరుపుకునేలా చూడటం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో పండుగల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని కోరారు. పండుగ కోసం "చేయవలసినవి చేయకూడనివి" విషయాలపై ముస్లిం సోదరులకు ఆయన మార్గదర్శకత్వం చేశారు. జంతువుల వ్యర్థాలను మునిసిపల్ సిబ్బంది అందిచ్చిన సంచులలో మాత్రమే పారవేయాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయడం పొరుగు ప్రాంతాలలో నీరు నిలిచిపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు.

పండుగ సందర్భంగా ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దని ఏసీపీ రెడ్డి శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇతర మతాల ప్రజల మనోభావాలను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పుకార్ల వ్యాప్తిని ఎదుర్కోవడానికి సోషల్ మీడియాలో కఠినమైన నిఘా ఉంచుతామని, సామాజిక వ్యతిరేక శక్తులు, అశాంతిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో డీఐ నాగిరెడ్డి, ఎస్ఐలు హాజీమియా, సరితారెడ్డి, సరళ, వెంకటేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫాగింగ్ మిషన్లు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలతో ప్రజల ఆరోగ్య సూచనలు ప్రకారం, ఎంచుకున్న ప్రతి జోన్ లోని పైలెట్ ప్రాజెక్టు కింద ఒక డివిజన్లోని ఒకసారి అన్ని పోర్ట బుల్, వెహికల్ మౌంటెడ్ మిషన్ తో ఒకేరోజులో చేసే విధానమైన బాగ్యం కార్యక్రమా న్ని పెంట వాళ్లది అధికారులతో కలిసి మనుషులను కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమా ల్లో ఎన్టటమాలజీ అధికారులు ఎస్ ఈ మాధవరెడ్డి, ఏఈ రవీందర్రెడ్డి, ఈ ఎఫ్ ఏ ప్రసాద్, కాస్మోపాలిటన్ కాలనీ అధ్యక్షుడు రుద్రలక్ష్మీనరసింహ, కొత్త రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# చిన్నారుల నాట్యం అదుర్స్

▶▶ నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మదర్స్ డే కార్యక్రమం జరిగింది

▶▶ ఆల్ ఇండియా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫెస్ట్ 2025 నిర్వహించారు.

▶▶ చిన్నారులు చేసిన నృత్యాలు వీక్షకులందరినీ ఆకట్టుకున్నాయి

రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్ హాలులో నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మదర్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా ఆల్ ఇండియా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫెస్ట్ సంస్థ డైరెక్టర్ అండ్ ఆర్గనైజర్ ఎం. వీరేశ్ యాదవ్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి చిన్నారి నాట్య కళాకారులు విచ్చేసి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన కూచిపూడి ఎడిషనల్ సీనియర్ నాట్యాచార్యులు డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రి, ప్రముఖ న్యూమరాలజిస్ట్, నటులు దైవజ్ఞశర్మ, ప్రముఖ నాట్య గురువు, కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ ఘంటసాల పవన్‌కుమార్, డ్యాన్స్ టీచర్ డాక్టర్ ఎం. ఏకవీర, గురువులు ప్రముఖ నాట్య గురువులు శ్రీలహరి క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ (గౌరారం) ఎ. సంధ్యారాణి, ప్రముఖ నాట్య గురువు సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ (జగ్గయ్యపేట) ఓగిరాల రామకృష్ణారావు, ప్రముఖ డ్యాన్స్ గురువు శ్రీలాస్య కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ (విజయవాడ) డా. డి. చంద్రశేఖర్, ఫేమస్ డ్యాన్స్ గురువు అభినయ నృత్యజ్యోతి నల్లా పద్మజ, ఫేమస్ డ్యాన్స్ గురువు నాట్య మయూరి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ డా. నవ్య నాగబండి, ఫేమస్ డ్యాన్స్ గురువు నాట్య మయూరి కళాక్షేత్రం (హైదరాబాద్) డా. నవ్య సంతోషి, ఫేమస్ డ్యాన్స్ గురువు నృత్యమాల కళా నిలయం (నిర్మల్) ఎ.అంజలీరెడ్డి, ఫేమస్ డ్యాన్స్ గురువు నృత్యభూమి నాట్య కళాక్షేత్రం (ఆదిలాబాద్, ఖమ్మం) ఎ. స్వప్న, ఫేమస్




డ్యాన్స్ గురువు నటరాజ డ్యాన్స్ అకాడమీ ఎం. స్వర్ణలత, ఫేమస్ డ్యాన్స్ గురువు వేధా ఇనిస్టిట్యూట్ స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఎం. హరీశ్మరాయ్, ఫేమస్ డ్యాన్స్ గురువు కవితా కూచిపూడి తమ చిన్నారి కళాకారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ నాట్యకళాశే ఖర, కళారత్న డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రిని అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమం ఎంతో అద్భుతంగా జరగడానికి కారణమైన సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణను సంస్థ డైరెక్టర్, ఆర్గనైజర్ ఎం. వీరేశ్‌యాదవ్ అభినందించారు.

# అందం..ఆనందం!- హేమలతా రెడ్డి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కల్చరల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి హేమలతా రెడ్డి ప్రపంచ సుందరీమణుల ను చూసి ఈ విధంగా స్పందించారు...అందాల తెలంగాణకు విచ్చేసిన ప్రపంచ సుందరీ మణులకు నా ప్రేమ వందనాలు...నా తెలంగాణ గాలి ఎంతో స్వచ్ఛమైనది ..నా తెలంగాణ మట్టి ఎంతో కమ్మనైనది..నా తెలంగాణ నీరు అమృతమైనది ..నా తెలంగాణ తల్లి ప్రేమ ఉన్నతమైనది ..తెలంగాణ మనుషుల బందాలెన్నో... బందాల వెనుక దాగివున్న ముచ్చట్లెన్నో .మైమరిచి పోలేని ప్రేమ అనురాగాలెన్నో..మనసుని కదిలించే మధురస్మృతులెన్నో !!తెలుసుకుందామని కలుసుకుందామని సంతసంతో ప్రపంచ సుందరీమణులు పోటికి వచ్చారు బంగారు తెలంగాణ కు సుందరీలు మరిచిపోలేరు నాతల్లి ప్రేమను... జన్మంత మధురమైన తీపి గుర్తులతో తెలంగాణ మట్టి తో మమతల బంధాలు తెలంగాణ నేల మీద అడుగు పెట్టిన ప్రపంచ సుందరీమనులకు మరపురాని తీపిగుర్తులు. ......అందుకే అన్నారు మహా కవి దాశరథి "నా తెలంగాణ కోటి రథనాల వీణ" అని... అందాల తెలంగాణ లో నేను స్త్రీ గా పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను.!!...హేమ లతా రెడ్డి తెలంగాణ బిడ్డ జి. హేమలత రెడ్డి

IN THE COURT OF THE HON'BLE
PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM
CHIEF JUDICIAL MAGISTRATE
MEDCHAL- MALKAJGIRI DISTRICT
AT: KUSHAIGUDA
S.O.P. No. 21 OF 2025

Between:
**Smt.Yerramallu Venkateshwar Pushpavathy and others** ....Petitioners
A N D
**All Concerned** and others ...Respondents

To,
**All Concerned** .... Respondent No.1

**NOTICE**

That the above named Petitioners have filed the above said petition for Succession Certificate of Late. Sri.Y.Venkateshwar Rao @ Sri.Y.C.Venkateshwar Rao@ Sri. Yerramallu. Venkateshwar Rao who died on 07-08-2024 and the said matter is posted on **18-06-2025**. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on **18-06-2025** at **10.30 A.M.** either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

**SCHEDULE-1**

All the 400 Shares of TATA ELXSI (INDIA) LIMITED in the name of late Sri.Y. Venkateshwar Rao @ Sri.Y.C.Venkateshwar Rao @ Sri.Yerramallu Venkateshwar Rao with Folio No./DP ID and Client ID No. EXY0 000062, with bonus shares if any allotted / issued to the said 400 shares proportionately.

**SCHEDULE-2**

All that the amounts of Rs.93,647.91/- along with accrued interest thereon in savings bank Account No.3160000100033805 with Punjab National Bank, 4, Srinagar Colony, Tirumulghery Bazaar, Secunderabad in the name of late Sri.Y.Venkateshwar Rao @ Sri.Y.C.Venkateshwar Rao @ Sri.Yerramallu Venkateshwar Rao.

**// BY ORDER OF THE HON'BLE COURT//**
**A. RAJASHEKHAR REDDY,** Advocate,
#104, Sandhya Enclave, D.P.Colony,
Panjagutta, Hyd-82. **Cell: 9848686399**

# కిమ్స్-ఉషాలక్ష్మి బ్రెస్ట్ సెంటర్ సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు

## త్వరగా గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చున్న డాక్టర్ రఘురామ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో రొమ్ము క్యాన్సర్పై అవగాహన కల్పిస్తూ,ఈ రంగం లో సేవలందిస్తున్న ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్ -ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ను మిస్ వరల్డ్ పోటీదారులు కొందరు సందర్శించారు. వీరికి కిమ్స్ గ్రూప్ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ, ఆస్పత్రిని సందర్శించిన మిస్ వరల్డ్ 2025 ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రఘు రామ్ చేపట్టిన ప్రతి పని 100% విజయాల రేటుతో చేస్తున్నారు. మాతృాఎ ప్రేమ, మాతృాఎభూమి పట్ల ప్రేమ అతనిని యూకే నుంచి భారత్కు తిరిగి తీసుకొచ్చింది, అక్కడ ఆయన అనేక ఆవిష్కరణా త్మక కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ చికిత్స తీరును సమూలంగా మార్చాలన్న లక్ష్యంతో కృాఎషిచేస్తున్నా ఆయనకు శుభాకాంక్షలు. మిస్ వరల్డ్ 2025 బృాఎందానికి మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మన్, సీఈఓ మిస్ జూలియా మోర్లీ నేతృాఎత్వం వహించారు. గత 18 సంవత్సరాలలో ఉషా లక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్-ఉషాలక్ష్మి బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ కిమ్స్ ఆస్పత్రుల ద్వారా చేసిన సేవలను కొనియాడారు.హాజరైన పలువురు వైద్యనిపుణుల ను ఉద్దేశించి మిస్ జూలియా మోర్లీ మాట్లాడుతూ, డాక్టర్ రఘు రామ్ హైదరాబాద్లో దక్షిణ ఆసియాలోనే మొదటి సారిగా ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో తన సొంత ఆలోచనలతో రూపొందించిన ఈ అసాధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అద్భుతమైన నాయకత్వ పటిమ ను చాటి చూపించారు.త్వరగా గుర్తించడం ద్వారా 18 ఏళ్లు దాటిన అనేక మంది మహిళల ప్రాణాల ను కాపాడేందుకు గణనీయమైన కృాఎషిని ఆయన చేశారు.భారతదేశం, బ్రిటన్ల మధ్య సజీవ వంతెనగా అనేక మార్గాల్లో ఆయన నిలిచారు. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ చికిత్సకు అపారమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. నందిని గుప్తా (మిస్ ఇండియా 2025),హన్నా జాన్స్ (మిస్ నార్తరన్ ఐర్లండ్ 2025) ఇస్సీ ప్రిన్సెస్ (మిస్ కామెరూన్- మధ్య ఆఫ్రికా),రొమ్ము క్యాన్సర ప్రచారకర్త డాక్టర్ నియోమి మైల్స్ (మిస్ గౌడెలోప్ 2025- ఫ్రాన్స్) ,డాక్టర్ ఇదిల్ బిల్గెన్ (యూఎస్ఏ) తదితరులంతా డాక్టర్ రఘురామ్ సేవలను ప్రశంసించారు. తన తల్లి డాక్టర్ ఉషాలక్ష్మి రొమ్ము క్యాన్సర్ ప్రయాణం తో స్ఫూర్తి పొందిన ఆయన..ఇలా దేశంలో చాలా మందికి అసవరమైన రొమ్ము క్యానన్సర్ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ తమ దేశాల్లో రొమ్ము క్యాన్సర్ అవగాహనకు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పారు. డాక్టర్ రఘురామ్ అద్భుతంగా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ నుంచి తాము చాలా తెలుసుకున్నామని, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ అమలు చేసిన ప్రయత్నాలను తమ స్వదేశంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.ఈ సదర్భంగా కిమ్స్ - ఉషాలక్ష్మి సెంటర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్,ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రఘురామ్ మాట్లాడుతూ,కిమ్స్ - ఉషాలక్ష్మి సెంటర్ బ్రెస్ట్ డిసీజెస్ కేంద్రంలో మంచి సమయం గడిపేందుకు ముందుకొచ్చిన మిస్ ఇండియా పోటీదారుల, మిస్ జూలియా మార్లీలకు నా హృా ఎదయపూర్వక కృాఎతజ్ఞతలు.గత 18 ఏళ్లుగా నేను చేస్తున్న కృాఎషి అందులో ఉంది. మా అమ్మ బ్రెస్ట్ క్యాన్సర్ ప్రయాణమే నాకు స్ఫూర్తినిచ్చింది. మాతృాఎభూమి లో రొమ్ము క్యాన్సర్ చికిత్సలను మెరుగుపచాలన్న నా లక్ష్యానికి జీవితాన్ని అంకితం చేస్తున్నాను అని తెలిపారు. ప్రముఖ శాస్త్రీయ నృా ఎత్యకారిణి, క్యాన్సర్ విజేత డాక్టర్ ఆనంద్ శంకర్ జయంత్ మాట్లాడుతూ, డాక్టర్ రఘురామ్ వద్ద చికిత్స పొందడం నా అదృాఎష్టం. నాకు అందిన అసాధారణ నాణ్యత గల చికిత్స, సానుభూతితో కూడిన సంరక్షణ, చికిత్స కొనసాగినన్నాళ్లు ఆయన నాకు చేసిన కౌన్సెలింగ్ వల్లనే నేను క్యాన్సర్ విజేతగా నిలిచాను. నా ఈ పయనంలో డాక్టర్ రఘురామ్ నాకు స్ఫూర్తినిచ్చి, సానుకూలంగా ఉండేలా చేయడం నాకెంతో సంతృా ఎప్తినిచ్చింది. క్యాన్సర్ రోగుల్లో ఒక ఆశను పాదుకొల్పి,త్వరగా గుర్తించాల్సిన అవసరం గురించి అవగాహన నెలకొల్పి, దాదాపు రెండు దశాబ్దాలుగా కృాఎషి చేస్తున్న డాక్టర్ రఘురామ్ సేవలను ప్రశించారు.

# వాసవి క్లబ్ వనస్థలిపురం అద్భుత సేవలు

## సమాజ సేవలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం కాంప్లెక్స్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాలత అభ్యర్దన మేరకు విధ్యార్దుల బధ్రత కొరకు రెండు ఫ్లోర్‌లకు వాసవి క్లబ్ వనస్థలిపురం వారు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ ఛైర్మన్ అత్తులూరి మల్లికార్జున్‌రావు అధ్యక్షతన సమాజానికి ఉపయోగపడే పర్మనెంట్ ప్రాజెక్ట్ కొరకు ఫండ్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ప్రసిడెంట్‌కు లక్ష రూపాయలు అందజేస్తున్నారు. సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవీయన్ ఇరుకుళ్ల రామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరై వాసవి క్లబ్ వనస్థలిపురం వారు అందజేసి సేఫ్టీ గ్రిల్స్‌ను ప్రారరు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఓ ఆర్డినేటర్ వాసవీయన్ విట్టా సాయి మోహన్, చిట్ మెంబర్స్, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్వాల మురళీధర్‌గుప్తా, అల్వాల ఉషారాణి, జిల్లా గవర్నర్ సరాబు అనంతం, ఐ.ఇ.సి ఆఫీసర్స్ వాసవీయన్ విట్టా ధూరయ్య, మర్యాల మురళీధర్‌గుప్తా, వైస్ గవ ర్నర్ నీల విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రటరీ వినయ సంతోష, వేణు మాధవ్, డిస్ట్రిక్స్ ఇన్‌చార్జెస్ అల్లాడి పరమేశ్వర్, కొత్తమాసు రమేష్, బాదం జగదీశ్వర్, జడ్.సిలు, క్లబ్ మెంబర్స్, పాఠశాల ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పార్కులో వాటర్ బోర్ పనులు ప్రారంభం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ స్వామి వివేకానంద పార్కు లో 8 లక్షల రూపాయలతో మంజూరైన నూతన వాటర్ బోర్ పనులను మంగళవారం స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, వీరస్వామిగౌడ్, శరత్‌కుమార్, జైపాల్‌రెడ్డి, నరసింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సుధీర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంటి క్యాన్సర్‌పై అవగాహనే లక్ష్యంగా 'వైట్ థాన్' రన్,

## బాధితుల చికిత్సకు విరాళాల సేకరణ ..1500 మందికి పైగా హాజరు










హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లలకు వచ్చే కంటి క్యాన్సర్లపై అవగాహన, చికిత్సకు విరాళాల నిమిత్తం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని టీ–వర్క్స్ వద్ద తలపెట్టిన 'వైట్థాన్' 10కే రన్ ను రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి ప్రారంభించారు. ఎల్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇది ఏడవ రన్.ఈ కార్యక్రమం ప్రపంచ రెటినోబ్లాస్టోమా (కళ్ల క్యాన్సర్) అవగాహన వారం ఈ సంవత్సరం మే 11నుంచి 17 వరకు జరిగింది. ప్రజలు ఈ 10కే రన్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి మాట్లాడుతూ,ఈ వైట్థాన్ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని మన పరిధిలో ఉన్న వారితో పంచుకోవాలన్నారు. తద్వారా చిన్న పిల్లల్లో వచ్చే ఈ క్యాన్సర్ను ముందుగా గుర్తించేందుకు సహాయపడవచ్చన్నారు. ఎంతో మంది చూపును, ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ఈ వ్యాధిని పిల్లల్లో గుర్తించేందుకు తల్లిదండ్రులు ఒక ప్రయత్నం చేయాలన్నారు. ఫొటోలు తీసేటప్పుడు ఫ్లాష్ తో తీయాలన్నారు. అలా తీసినప్పుడు కళ్లలో ఏదైనా తెల్లగా కనిపిస్తే, అది రెటినోబ్లాస్టోమా సూచన కావచ్చన్నారు. అప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా కల్లం అంజిరెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఓక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ, కంటి క్యాన్సర్ లక్షణాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు దీని గురించి తెలుసుకోవాలన్నారు. పిల్లల కళ్ళలో తెల్లటి ప్రతిబింబం కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.దీనిని ముందుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణ చికిత్స వల్ల పిల్లల ప్రాణాన్ని, కంటి చూపును కాపాడవచ్చన్నారు. ఈ వైట్థాన్ ద్వారా వచ్చే విరాళాలను కంటి క్యాన్సర్ తో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికీ, భవిష్యత్తులో జరగబోయే పరిశోధనలకు ఉపయోగించనున్నామని చెప్పారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి కంటిని, ప్రాణాన్ని రెటినోబ్లాస్టోమా నుంచి కాపాడాలన్నారు. ఈ వ్యాధిని ముందుగా గుర్తించి చికిత్స చేస్తే కంటిని, ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఈ కణితి కారణంగా ఏ ఒక్కరూ చనిపోకూడదన్నారు. ఈ చికిత్సలో అనేక ప్రక్రియలు, శస్త్రచికిత్సలు ఉంటాయన్నారు. వీటిని కొన్ని నెలల పాటు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. వైటథాన్ ద్వారా సమకూరిన నిధులతో ఇప్పటి వరకు మూడు వేలకు పైగా చికిత్సలు ఉచితంగా చేశామన్నారు. మా హాస్పిటల్కు ప్రతి సంవత్సరం కంటి క్యాన్సర్ తో కొత్త కేసులు 150 నుంచి 200 వరకు వస్తుంటాయన్నారు. వీరిలో చికిత్స పొందిన కేసుల్లో 90 శాతం మంది పిల్లల ప్రాణాలు రక్షించామన్నారు.అయితే, వీరిలో కేవలం 45 శాతం మంది పిల్లలకు మాత్రమే దృష్టిని కాపాడగలిగామన్నారు. మిగిలిన 55 శాతం మంది దృష్టిని కోల్పోయారన్నారు.సరైన సమయం లో రాకపోవడమే దృష్టి కోల్పోవడానికి కారణమన్నారు. అందుకే ఆరంభ దశలో గుర్తింపు, చికిత్సతో మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయన్నారు. అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఫ్యామిలీలో అయినా అత్యంత ఎక్కువగా ఇష్టపడేది చిన్నారులేనన్నారు. ఈ పిల్లలకు 'రెటినోబ్లాస్టోమా' అనే వ్యాధి రావచ్చనే విషయాన్ని మనం తెలుసుకోవాలని చెప్పారు. ఈ రన్ కు వచ్చిన ప్రతి ఒక్కరూ అంబాసిడర్లే అన్నారు. మన చుట్టుపక్కల ఉన్న వారికి ఈ వ్యాధిపై అవగాహన కలిగించవచ్చన్నారు. ఈ చిన్నారుల్లో ఏర్పడే ఈ కణితిని చికిత్స ద్వారా నయం చేయవచ్చన్నారు. వీరి కళ్లను, ప్రాణాలను కాపాడవచ్చన్నారు.5కే రన్ ను డైమండ్ స్పాన్సర్లు డీఎస్ఆర్ ఎస్ఆర్ ప్రైమ్ స్పేసెస్ ఎల్ఎల్పీ, అల్కాన్ ల్యాబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 3కే రన్ ను గోల్డ్, సిల్వర్ స్పాన్సర్లు నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) లిమిటెడ్, ఐడీబీఐ లిమిటెడ్ ప్రారంభించాయి. ఈ రన్లో 1500 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్వరార్చన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇందిరా ఈవెంట్స్ ;మస్తాని స్వరార్చన ఆధ్వర్యం లో తెలుగు హిందీ పాటల విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.సీతాదేవి మౌలాబీ బాలాజీ కుమార్ వెంకట్ విశ్వనాద్ పాటలు పాడారు. శుభాష్ రాయ్ విల్సన్ రాంబాబు రమణ శంకర్ పద్మశ్రీ మల్లాది ఉష శోభారాణి గాయనీ గాయకులతో పాటల విభావరి మధురంగా సాగింది.

## నేటి నుండి ఎన్జీఓస్ కాలనీ శ్రీ గణేష్ దేవాలయం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు




వ న స్థ లి పు ర ం,వే ు జ ర్ న్యా స్ఃవ నస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలో నెలకొన్న శ్రీ గణేష్ దేవాయలం 27వ వార్సిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21 వ తేదీ నుండి 27వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గణేష్ దేవాలయ సేవా సమితి వారు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు స్వామి వార్లకు ఉదయం అభిషేకములు, చతురావృత్తి గణపతి తర్పణములు, ప్రాతఃకాల అర్చనలు, అలంకరణలు, విశేష హోమములు, సాయంత్రం వివిధ మంగళ హారతులు, మంత్ర పుష్పములు, తీర్ద ప్రసాద వినియోగములు జరుగుతాయన్నారు. సమయానుకూలంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు వారు చెప్పారు. విశేషంగా హాజరయ్యే భక్తులు, కాలనీల వాసుల ఆనందోత్సవాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించనున్న ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే ఆలయ అభివృద్ధికి, నిర్వహణకు భక్తులు సహకరించాలని వివరాలకు ఆలయ ప్రధాన కార్యదర్శి పి.వి.కె సోమయాజులు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆలయ సేవా సమితి వారు తెలియజేశారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో ఏఐ బెస్ట్ డిజిటల్ యాప్ ద్వారా రక్తహీనత తెలుసుకునే పద్ధతికి శ్రీకారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిలోఫర్ ఆసుపత్రిలో ఏఐ బె స్ట్‌డిజిటల్ యాప్‌ద్వారా రక్త హీనతను తెలుసుకునే పద్ధతికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఇప్పటికే పెద్దవాళ్ళకోసం ప్రారంభించిన క్విక్ వైటల్స్ అనే యాప్ ద్వారా పది రకాల పరీక్షలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ఇదే పరీక్షలు చిన్న పిల్లల్లోకూడా చూసి వాటినే రియల్ టైమ్ బ్లడ్ పరీక్షతో కంపేర్‌చేసి ఏంత సెన్సిటివిటీ ఉందో,ఎంత స్పెఫిసిటి ఉందనేందుకు పరీక్షించడానికి ఈ ప్రక్రియను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియద్వారా ఒక్క నిమిషంలోనే ఆ మనిషికి ఎంత రక్తహీనత ఉన్నది ఆక్సిన్స్ ఆక్సిరేషన్ ఏంత ఉన్నది,హార్ట్ రేట్ ఏంత ఉన్నది బ్లడ్‌ప్రెజర్ ఏంత ఉన్నది,ఊపిరి ఎన్నిసార్లు తీసుకుంటున్నాడు,నిమిషానికి స్ట్రెస్ లెవెల్స్ ఏట్లా ఉందో, డయాబెటిస్ గురించికూడ తెలుసుకునేందుకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇవన్నీ పరీక్షలుకూడా కేవలం 45 సెకండ్లనుంచి 60 సెకండ్లకు ఒక ఫోన్లోకి చూడడంవల్ల ఆ పరీక్షకు సంబంధించిన ఫలితం వస్తుందని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ తెలిపారు.

# మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ లోని సమస్యలు పరిష్కరించాలి

**జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్‌కు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వినతి**



కాప్రా, మేజర్ న్యూస్: మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కోరారు. మంగళవారం ఆయన, ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ఫేజ్-1 ప్లే గ్రౌండ్, చైతన్యనగర్ డబుల్ బెడ్ రూం కాలనీలకు ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని, అలాగే లక్ష్మీనగర్ స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించా లని కోరారు. ఈ స్మశాన వాటిక ప్రహరి గోడ ఎత్తు తక్కువగా ఉండడం వల్ల స్థానికులు దీనిలో చెత్త పార వేయడం వలన అపరిశుభ్రత నెలకుందని, ఈ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడకు ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ బీ కాలనీ ఫేజ్-1 ప్లే గ్రౌండ్, చైతన్యనగర్ డబుల్ బెడ్ రూం కాలనీలకు ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరారు.

# ప్రకాశం పంతులు జీవితం భారతావనికి ఆదర్శం : మంత్రి పొన్నం ప్రభాకర్

**ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతినీ పురస్కరించుకొని ఘన నివాళులు**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా హనుమంతరావు, శేఖర్, నిరంజం దేశాయ్, గుండాల్ రెడ్డ, రాధా కృష్ణ, వక్కలంక శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , అల్ ఇండియా సీట్ డబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు, ఎక్స్ చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రహ్మణ్యం కోదండరెడ్డి, రుద్రరాజు పద్మనాభ రాజు, సాంబశివరావు ఎంఎల్ఏ. మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చార్యులు, మల్లాది పవన్, దైవజ్ఞ శర్మ లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం భారతావనికి ఆదర్శం అన్నారు. ఆయన దూర దృష్టి ఆశయాలు స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ప్రకాశం వంశీకులు శ్రీరామ్ మరియు సరోజ పంతులు ఆశయసిద్ధికోసం ప్రకాశం సంస్థను ఏర్పాటు చేసి గత అర్ధ శతబ్ది నుంచి నిరంతరం కృషిచేసివారి ఆశయ సిద్ధి కోసం పాటు బడు తున్నారనీ అన్నారు. మాజీ భారత ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు కుమార్తె వాణి ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహానీయుడు ప్రకాశం జీవితాన్ని చదివి అవ్వగాహనా చేసుకొని ఆచరించాలని అన్నారు. మొహనరావ్ మాట్లాడుతూ ఆయన గొప్ప స్వాతంత్ర సమరయోధులు అన్నారు. కార్యక్రమంలో సూర్యోదయ రామ కృష్ణ, మురళి కృష్ణ మూర్తి, నైషిదం సత్యనారాయణ, శ్రీనివాస మూర్తి తదితరులు పాలుగోన్నారు.

# 81కలశాలతో ఘటాభిషేకం!

## ముగిసని శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానము శ్రీనివాసపురం, చిక్కడపల్లిలో ఈనెల 12న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ప్రత్యేకపూజలు, రథోత్సవాలు, భజనలుతో బ్రహోత్వసాలు చిక్కడపల్లిలో ఆధ్యాత్మికశోభను నింపాయి.ఆయల వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్,కీర్తి దంపతులు, దేవాదాయ ధర్మాదాయశాఖ కార్య నిర్వహణాధికారి/అసిస్టెంట్ కమిషినర్ అన్నపూర్ణ ఈ వేడుకలను సమన్వయం చేసారు.చివరి రోజు ఘటాభిషేకం కనులపండువగా సాగింది.81 కలశములతో ఈ ఉత్సవం నిర్వహించారు.శ్రీస్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశమును పూజలో పాల్గొన్నభక్తులకు అందించారు.శ్రీస్వామి వారి శృంగార డోలోత్సవం.పండిత సన్మానాలతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి.

# ఆపరేషన్ సింధూర్‌కి మద్దతుగా నాంపల్లి న్యాయవాదుల త్రిరంగా యాత్ర




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత ఆర్మీ ఘన విజయం సాధించిన ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమాజిగూడలో త్రిరంగా యాత్ర నిర్వహించారు. దేశభక్తిని చాటే ఈ యాత్రకు న్యాయవాదుల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్ మాట్లాడుతూ, "సింధూర్ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో నిర్మూలించిన భారత ఆర్మీ దేశానికే కాదు, ప్రపంచానికి గర్వకారణంగా నిలిచింది. భారత సైన్యం శక్తిని ప్రపంచానికి చాటింది. ప్రతి భారత పౌరుడు ఈ విజయంతో గర్వపడాలి," అని అన్నారు.భారత ప్రభుత్వం పిలుపు మేరకు వీర సైనికులకు మద్దతుగా త్రిరంగా యాత్రను నిర్వహించామని తెలిపారు. సింధూర్ ఆపరేషన్‌ను విజయవంతంగా నడిపించిన సోఫియా ఖురేషి మరియు వ్యోమిక సింగ్ వంటి శూరవీరులు భారతీయ యుద్ధ నారీమణులైన ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. వారు దేశానికి ప్రతీకగా నిలిచారని, వారి మార్గంలో ప్రతి పౌరుడు దేశభక్తితో విధిని నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి క్రిమినల్ కోర్టు మాజీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, ప్రముఖ న్యాయవాదులు గంప వెంకటేష్, చింతల కృష్ణ, కరికె మల్లేష్, ప్రవీణ్ నాయక్ , అమర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయం సర్వం సిద్ధం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఈనెల 22 గురు వారము రోజున వైశాఖ బహుళ దశమి శ్రీ హను మజ్జయంతి వేడుకలకు కర్మన్ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయం సిద్ధమైంది. దేవస్థానమునకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశము ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి లావణ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. తాత్కాలిక క్యూ లైన్లు, మంచి నీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదములు అందచేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగినది.వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతి సందర్భంగా ఉ.5.00 గం.లకు ప్రత్యేక సింధూర అభిషేకము, 7.00 గం.ల నుండి ఆకు పూజలు, అర్చనలు, దర్శనములు భక్తులకు కల్పించబడును. ఉ.7.30 ని.లకు మన్యుసూక్త హెూమము, సా. 6.30 ని.లకు పల్లకి సేవ (ఊరేగింపు) నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.రా.9.00 గం.లకు మహా హారతి ద్వార బంధనము తో వేడుకలు ముగియనున్నాయి.

# స్త్రీ స్వేచ్ఛకు ,ప్రేమకు మార్గదర్శి చలం!-నాళేశ్వరం శంకరం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీవజలం చలం, చలం భావన సభగూర్చిన విశేషాలను కన్వీనర్ నాళేశ్వరం శంకరం ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.బ్రెట్రెండ్ రస్సెల్ ప్రభావం చలంపై ఉందని సాహితీవిమర్శకులు పేర్కొన్నారని.చలం 'స్త్రీ'భారతీయ సాహిత్యంలో అరుదైన అపురూప గ్రంథమని,ఆర్థిక స్వావలంబన ద్వారానే స్త్రీకి స్వేచ్ఛ,స్వాతంత్ర్యం సాధ్యమని, స్త్రీస్వేచ్ఛకు ,ప్రేమకు మార్గదర్శి చలం! -అని ప్రముఖ కవి,జీవజలం చలం కన్వీనర్ నాళేశ్వరం శంకరం.కేఎన్ మల్లీశ్వరి సాహితీవేత్త మాట్లాడుతూ వితంతువులకు పునర్వివాహంపై శ్రద్ధచూపని సమాజం యువతులకు మాత్రం బలవంతంగా వివాహం ఊబిలోకి దించడం అన్యాయమన్నారు.స్త్రీబలమంతా భర్త చాకిరికీ,సేవలకేనా ?స్త్రీ అస్తిత్వం విశిష్టతలపై పలు ప్రశ్నలకు చలం స్త్రీ-గ్రంథం దోహదపడుతుందన్నారు.నెల్లుట్ల రమాదేవి చలం రచన ప్రేమలేఖలపై ప్రసంగించారు. ఉన్నతమైన ,స్వచ్ఛమైన షరతులు లేనిప్రేమను చలం ఆకాంక్షించారని తెలిపారు.ప్రేమలేఖలు 1921లో మొదటిభాగం, 1941లో రెండో భాగం చలం రాసారని తెలిపారు.ఈ ప్రేమలేఖలు అద్భుతమైన అనుభూతిని కల్గిస్తాయని నె ల్లుట్ల రమాదేవి పేర్కొన్నారు.విద్య, ఆర్థిక స్వావలంబన ద్వారానే స్త్రీ అస్తిత్వానికి వెలుగు వస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు.సామాజిక ఆధిపత్యం, పురుషాధిక్యం వల్ల స్త్రీని పీడిస్తున్న



సంఘభయాలను,సాంప్రదాయ భయలను విద్యద్వారనే తొలగించవచ్చునని చలం భావన సభలో వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందిని సిధారెడ్డి తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ అధ్యక్షుడు పాల్గొన్నారు.డా.సలీమా,డా.లక్ష్మి,నస్రీన్ ఖాన్,శీలాపల్లవి,భాష్యం అనురాధ,దాసోజు పద్మావతి,డా.లక్ష్మిఅసిరెడ్డి తదితరులు పాల్గొని చలం రచనలను చదివి విన్పించారు.ఈమేరకు నాళేశ్వరం శంకరం ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# బోర్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో పవర్ బోర్లు పాడై పోయాయని, వీటికి మరమ్మత్తు, అలాగే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె, సైనిక్ పురి జలమం డలి డివిజన్ మేనేజర్ సునీల్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పవర్ బోర్లు పాడై పోవడంతో వాడుక నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వాటిని మరమ్మతులు చేసి ప్రజల వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. అలాగే డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పైపుల నిర్మాణం చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిని మన ఇంటి లాగా చూసుకోవాలి

- హెల్త్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సూచన
- బ్రాండింగ్ అఫ్ ది గౌట్ హాస్పిటల్స్‌లో భాగంగా జిల్లా ఆసుపత్రి సందర్శన
- మౌలిక వసతుల కల్పనపై దిశ నిర్దేశం
- ఘన స్వాగతం పలికిన సూపరింటెండెంట్, ఆర్ఎమ్ఓ







హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిని హెల్త్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన లు కమీషనర్ కు ఘన స్వాగతం పలికారు. ఆరోగ్యశాఖ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బ్రాండింగ్ ఆఫ్ ది గౌట్ హాస్పిటల్స్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఆసుపత్రి అంతా కలియతిరిగారు. హాస్పిటల్లో అదనంగా కల్పించాల్సిన మౌలిక వసతులు, రోగుల సౌకర్యాల పై దిశ నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా హాస్పిటల్ ప్రధాన గేటు ఇన్ మరియు అవుట్ ప్రత్యేకంగా ఉండాలన్నారు. సెక్యూరిటీ అవుట్ పోస్ట్, ల్యాండ్ స్కేపింగ్, క్యాంటీన్, సైన్ బోర్డ్స్, స్టాఫ్ టాయిలెట్స్ ,డ్యూటీ రూమ్స్, లైటింగ్, పెయింటింగ్, సీసీ కెమెరాలు, శానిటేషన్ ను చక్కగా అమలు చేయాలని సూచించారు. హాస్పిటల్లో రెడ్ అలారం తప్పకుండా ఏర్పాటు చేయాలని చెప్పారు. రోగులకు ఆహారాన్ని అందించే వంటగదిని స్వయంగా పరిశీలించారు. వంటలో, వంట గదిలో శుభ్రత పాటించాలని సూచించారు. స్వయంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. హై జిన్ ఫుడ్ ను అందించాలన్నారు. రోగులకు అందిస్తున్న ఆహార సమయపాలనపై అడిగి తెలుసుకున్నారు. వంటగది విశాలంగా ఉండాలని సూచించారు. ఇదే క్రమంలో మహావీర్ ఆర్టిపిసిఎల్ లింబ్ సెంటర్ ని సందర్శించారు. అక్కడ లింబు తయారీ న స్వయంగా పరిశీలించి, బాధితులకు అమర్చే విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఇలా హాస్పటల్లోని ప్రతి అణువును పరిశీలించి చేయాల్సిన మార్పులపై సూపర్డెంట్ కి తెలియపరిచారు. ఇదే క్రమంలో ఆయుర్వేద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ తమకు సెంటర్ ను మరింత విస్తరించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై వినతి పత్రం ఇవ్వాలని కమిషనర్ తెలిపారు. ఆసుపత్రిని మన ఇంటి లాగ చూసుకోవాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ జన్మదినం కూడా యాదృఎచ్ఛికంగా ఇదే రోజు కావడంతో కమిషనర్ ప్రత్యేకంగా కేకును తెప్పించి ఆయన చేత కట్ చేయించారు. డాక్టర్లంతా సంతోషంగా సుపరిండేంట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవూఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయుడు, టిఎస్ఎంఎస్ఐడిసి ఏ ఈ హరీష్, ఇతర వైద్యులు, షాహిదా బేగం, నర్సింగ్ సూపర్డెంట్, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు

## కింగ్ కోఠిలో ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి, ఈడెన్ బాగ్ లో ట్రాన్స్ఫార్మర్ లో తలెత్తిన సమస్యతో ఆ ప్రాంతవాసులు గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం ఈ విషయం తెలిసిన కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. లో వోల్టేజ్ కారణంగా తమ చాలా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్ల ఆ ప్రాంతవాసులు కార్పొరేటర్ కు వివరించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సుల్తాన్ బజార్ ఏఈ విజయలక్ష్మి తో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. తక్షణమే పరిష్కరించకుంటే తాము తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని ఏఈ కి సూచించారు . వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్న ఏఈ హామీతో కార్పోరేటర్ ఆ ప్రాంతవాసులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నయీమ్, మహేష్, జాకీ, తాహీర్, సందీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుడైన పూజారి జితేందర్ శర్మపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

- రాష్ట్ర వికలాంగుల సమితి కమిటి
- ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డికి వినతిపత్రం ఇచ్చిన దివ్యాంగులు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః దివ్యాంగుడైన పూజారి జితేందర్ శర్మపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి కమిటి డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళ వారం హైదరాబాద్ జ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లోని ప్రజాదర్బార్‌లో న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డికి దివ్యాంగులతో కలిసి పూజారి జితేందర్‌శర్మ వినతిపత్రం అందజేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయం మార్కెట్ వీధిలోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో గత 30 సంవత్సరాలుగా పూజారి జితేందర్ శర్మ కుటుంబం పూజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత నెల 15వ తేదిన ఆలయ కమిటి సభ్యులు బీజేపి నాయకులు ఉడుత సతోష్‌గుప్త, మాజీ కార్పోరేటర్ జమాల్‌పూర్ నవీన్‌కుమార్, కట్ల సందీప్‌లు ఆలయ ప్రాగణంలో కుర్చిలో కుర్చున్న దివ్యాంగుడైన పూజారి జితేందర్ శర్మను కుర్చి నుంచి కింద పడేసి చేతులతో దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని ఆవేధన వ్యక్తం చేశారు. స్పందించిన ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి దివ్యాంగులపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కుషాయిగుడ ఏసీపీని కోరారు. పూజారి జితేందర్‌పై దాడి చేయడం కరెక్టు కాదన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గా ప్రసాద్, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బత్తిని భిక్షపతి, ఉపాధ్యక్షులు పూరిగళ్ల రమేష్ తదితరులు ఉన్నారు.



# సామాజిక న్యాయానికి దూరమవుతున్న మైనారిటీలు

## సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి, రాష్ట్ర సెక్రెటరీ మహమ్మద్ ముజాహిద్



కాప్రా, మేజర్ న్యూస్: మైనారిటీలు' సామాజిక న్యాయానికి దూరమవు తున్నారని సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి, రాష్ట్ర సెక్రెటరీ మహమ్మద్ ముజాహిద్ అన్నారు. మంగళవారం సమాజ్వాది పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారు మాట్లాడుతూ..సామాజిక న్యాయం కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర పాలన జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ సామాజిక న్యాయ సాధనకు అవసరమైన కులగణన లెక్కలు ఇంత వరకు బయటికి ప్రకటించ లేదన్నారు. 10 శాతం బీసీ ముస్లింలతో కలువుకొని వెనుకబడిన తరగతుల వారు 56% జనాభా ఉన్నదని ప్రభుత్వం ప్రకటించిందని, మొత్తం ముస్లిం జనాభా 13 శాతానికి పైగా ఉన్నట్లు తెలుస్తుంద న్నారు. ముస్లింల తో పాటు మిగిలిన మైనారిటీ లు కలువుకొని దాదావు 15% గా ఉన్న మైనారిటీలకు ప్రభుత్వ బడ్జెట్ లో ఎలాంటి మేలు జరగలేదని విమర్శిం చారు. మైనారిటీలు అత్యధిక దీనస్థితిలో ఉన్నారని, ఈ సంవత్సరం బడ్జెట్లో దాదావు 3600 కోట్లు ప్రకటించినా పెద్దగా ఉపయోగకరంగా లేదన్నారు. వీరి నుండి ఎంటర్ప్రైన్ ఇయర్స్ కాలేక పోతున్నారని, ప్రభుత్వ సబ్సిడీల లేమితో వీరిలో నిరుద్యోగం, పేదరికం కొనసాగుతుందన్నారు. చివరకు కుట్టుమిషన్లు కూడా ప ప్రభుత్వం అరకొరగానే పంచిందని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ తోడ్పాటు తోనే మైనారిటీల అభివృఎద్ధి, సమానత్వం సాధ్యమవు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవగా హనతో కూడిన బడ్జెట్ ను సబ్ ప్లాన్ రూపంలో అందించాలని డిమాండ్ చేసినారు. పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపిన చట్టాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని వారు సూచించారు

## అభివృద్ధి పనులు చేపట్టక పోతే నిరాహార దీక్ష తప్పదు : కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ (మినీ ట్యాంక్ బండ్) చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, అభివృఎద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, లేని పక్షంలో నిరాహార ధీక్ష చేపడతానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి, సమస్యలను ఆయన దృఎష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఈ చెరువులో తీసిన గుర్రపు డెక్క వ్యర్థాలను తొలగించడానికి రాంకీ వాహనాలు ఇక్కడికి రావట్లేదన్నారు. వాటర్ వర్క్స వారితో కలిసి చెరువులోకి మురికి నీరు రాకుండా చూడాలని సూచించారు. ఈ పనులు త్వరగా చేయని పక్షంలో తాను నిరా హార దీక్ష చేపడతానని కార్పొరేటర్ శ్రవణ్, డీసీ రాజుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయకుమార్, నాయకులు జోగు వెంకటేష్, స్పైడర్ శ్రీనివాస్, నరేందర్, వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐబీడీ వ్యాధికి ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో సమగ్ర చికిత్స - కొన్ని లక్షల మందిని ప్రభావితం చేస్తున్న పేగుల వ్యాధి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (ఐబీడీ)చాలామంది నోట ఇది వినిపిస్తుంది. దీర్ఘకాల వ్యాధి కావడంతో ఇది జీవనశైలినే మార్చేస్తుంది. దీనికి వెంటనే చికిత్స అవసరం. ప్రపంచవ్యాప్తంగా కోటి మంది, మన దేశంలోనే 15 లక్షల మంది ఈ వ్యాధి బాధితులున్నారు.క్రాన్స్ డిసీజ్, అల్సరేటివ్ కొలైటిస్ లాంటి సమస్యలతో కలిపి వచ్చే ఐబీడీని వెంటనే గుర్తిస్తున్నా,సామాజిక సమస్యల కారణం గా దీనిపై ఎవరూ పెద్దగా చర్చించడం లేదు. ఈ నెల 19న ప్రపంచ ఐబీడీ దినోత్సవం. ఈ సందర్భంగా దీనికి సరిహద్దులు లేవని, అందరం కలిసి సామాజిక అపోహలను తొలగిద్దామని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కలువల హర్ష సూచించారు.

ఐబీడీ చికిత్స కోసం ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఒక ప్రముఖ కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. అందులో మెడికల్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, ఐబీడీకి శిక్షణ పొందిన వైద్యులు, నర్సులు, డైటీషియన్లు, సైకాలజిస్టులు ఉన్నారు. దీనికి ప్రత్యేకంగా కేటాయించిన 20 పడకలు, అత్యాధునిక సదుపాయాలతో అనేకమంది రోగులకు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి అత్యాధునిక చికిత్సలు అందిస్తోంది. పలు జిల్లాల నుంచి వైద్యులు రోగులను ఇక్కడకు పంపుతున్నారు. ముఖ్యంగా ఈఎంఆర్ ఆధారిత ఫాలోఅప్ కార్యక్రమం ఉండడం, అందరికీ వ్యక్తిగత సంరక్షణ కోసం వారానికోసారి ఐబీడీ క్లినిక్ ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రత్యేకతలు. “ఐబీడీ అనేది కేవలం కడుపు సమస్యే కాదు. అది మన మొత్తం శరీరం, మనసునూ ప్రభావితం చేస్తుంది. కానీ దురదృష్టవశాత్తు, సమస్య తీరు,దాని లక్షణాలైన.. తరచు విరేచనాలు కావడం, కడుపునొప్పి, మలద్వారం నుంచి రక్తం కావడం, నీరసం వల్ల రోగులు దీని గురించి చివరకు కుటుంబ సభ్యుల కు కూడా చెప్పరు.మౌనంగా బాధను భరిస్తుంటారు. పేగు సంబంధిత సమస్యలంటేనే సమాజంలో ఉన్న చిన్నచూపు వల్ల ఐబీడీ గురించి కూడా మాట్లాడరు. దీని కారణాల గురించి కూడా అనేక అపోహలున్నాయి. ఇలా చెప్పకపోవడంతో వ్యాధిని గుర్తించడం ఆలస్యం అవుతుంది, వారు సమాజం నుంచి దూరమవుతారు, ఆందోళన, కుంగుబాటు లాంటి మానసిక సమస్యలు కూడా వస్తాయి. ఐబీడీ అనేది ఆహారం వల్లనో, పరిశుభ్రత లేకపోవడం వల్లనో వస్తుందని.. ఇది కేవలం అరుగుదల సమస్య అని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఐబీడీ అనేది ఒక ఆటోఇమ్యూన్ సమస్య. దానికి దీర్ఘకాలం పాటు చికిత్స అవసరం” అని డాక్టర్ హర్ష చెప్పారు. ఐబీడీకి ప్రస్తుతం కచ్చితమైన చికిత్స తెలియదు గానీ, దాన్ని మందులు, ఆహారంలోమార్పులు, మానసిక చికిత్స, నిపుణులతో క్రమం తప్పకుండా సంప్రదించడం ద్వారా దీన్ని చాలావరకు నియంత్రించవచ్చు. జీవనశైలిలో మార్పులు, ఒత్తిడిని అధిగమించడం, సహచరుల మద్దతు ముఖ్యమైనవి. ప్రత్యేకంగా స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రిలేషన్‌లో ఉన్న యువకులకు ఇది అవసరం. ఆహారంపై అవగాహన కూడా ముఖ్యం. మంట వచ్చినప్పుడు సులభంగా జీర్ణమయ్యే అన్నం, అరటిపండ్లు, ఉడకబెట్టిన కూరగాయలు తినాలి. కారాలు,వేపుళ్లు, ప్రాసెస్డ్ ఆహారాలు తినకూడదు. ఎవరికి వారికే ఆహారం మారుతుంది కాబట్టి, డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

అసలు అన్నింటికంటే ముందు మౌనం వీడాలి. బహిరంగంగా చర్చించాలి. అది క్లినిక్‌లో అయినా, తరగతుల్లో అయినా, కార్పొరేట్ ఆఫీసుల్లో అయినా. ఐబీడీ గురించి మాట్లాడితే అపోహలు పోతాయి. సానుభూతి పెరుగుతుంది. రోగులు చికిత్స పొందడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం వస్తుందని డాక్టర్ హర్ష వివరించారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

**- ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రు.26వేలు ఇవ్వలి.. 10వేలు పెన్షన్ చెల్లించాలి**

**- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి**

కాప్రా, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ అమలవుతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయి, బిక్షాటనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అన్నారు. మంగళవారం కుషాయిగూడ మార్కెట్ ఆవరణంలో దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస స్థిర వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వారిని 3వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులను కల్పించాలని కోరారు.

లేబర్ కోడ్స్ అమలు అవుతే రోజుకు 12 గంటల పనివేళలు విధించే ప్రమాదం ఉందని, కార్మిక హక్కులు హరించకపోతావని ఆమె హెచ్చరించారు. అలాగే, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం స్కీమ్‌కు కేటాయించే బడ్జెట్ పెంచాలని కోరుతూ, డిమాండ్లు



నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్వేతా, అన్నపూర్ణ, స్వర్ణ, అనురాధ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# వీ హబ్‌తో గీతం అవగాహనా ఒప్పందం






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యవస్థాపకుల కోసం నెలకొల్పిన వీ హబ్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ర్యాంప్ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల పనితీరును పెంచి, వాటిని వేగవంతం చేయడం) చొరవను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఈ అవగాహన కుదరడం విశేషం. ఈ సహకారం మహిళలు నడిపే సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలు) ముందుకు తీసుకెళ్లడంలో, ఈ ప్రాంతం అంతటా వారి వృద్ధిని వేగవంతం చేయడం లో ఒక కీలకమైన ముందడుగును సూచిస్తోంది. మహిళా వ్యవస్థాపకులకు వారి వెంచర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన వనరులు, మార్గదర్శనం, అందుకు అనుగుణమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ కింద ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపక కేంద్రమైన వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) దీనిని నిర్వహించనున్నది.ఈ అవగాహనా ఒప్పందంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కృతి గుప్తా, వీ హబ్ డైరెక్టర్ (సామాజిక ప్రభావం, వ్యవస్థాపకత) జాహిద్ అఖ్తర్ షేక్ లు సంతకాలు చేశారు. వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక కార్యా చరణ పోషించడమే గాక, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడం లో గీతం చురుకైన పాత్రను పునరుద్ఘాటిస్తారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ సీఈవో పి.సీత, వీడీసీ కోచ్ లు, ఈ-క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, బీబీఏ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీ హబ్, తెలంగాణ ప్రభుత్వంతో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్య, వ్యవస్థాపకత, సహకారం ద్వారా సమ్మిళిత, వినూత్న, స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.



# ఆఫీక్స్ హైదరాబాద్‌లో తొలి లగ్జరీ కో-వర్కింగ్ స్పేస్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆఫీక్స్, హైదరాబాద్ వాణిజ్య కేంద్రమైన కామర్జోన్ రాయదుర్గం లో 12వ అంతస్తులో వారి ఫ్లాగ్‌షిప్ కేంద్రాన్ని ప్రారంభించింది. అద్భుతమైన దుర్గం చెరువు దృశ్యాలతో సుంద రంగా అలంకరించిన ఈ లగ్జరీ వర్క్‌స్పేస్ ప్రపంచ డిజైన్ ప్రమా ణాలు మరియు స్థానిక ఆలో చనలను సమ్మిళితం చేస్తుంది. “మీ పనిలాగే ఆకట్టుకునే లగ్జరీ వర్క్‌స్పేస్”గా నిలిచేందుకు ఆఫీక్స్ కార్యాచరణ, ఆతిథ్య-ఆధారిత సేవలు కలిపిన సౌకర్యాలతో వినియోగదారులకు 100 చదరపు అడుగుల ప్రాంగణాలు అందిస్తుంది, ఇది భారతీయ పరిశ్రమ సగటు కంటే రెట్టింపు స్థాయి. యుకె, యూరప్, భారతదేశం అంతటా అనుభవం కలిగిన బృందం నేతృత్వంలో, ఆఫీక్స్ అంతర్జాతీయ స్థాయిలో ఆఫీస్ పరిష్కారాలను అందిస్తోంది. వారు వ్యక్తిగత యాక్సెస్ నియంత్రణ, అంకితమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ సూట్‌లు, మొబైల్ యాప్ ద్వారా సౌకర్యవంతమైన బుకింగ్, బ్రూటిఫుల్ కాఫీతో ప్రత్యేక ఇన్-హౌస్ ఆర్టిసన్ కేఫ్ వంటి సేవలను అందిస్తున్నాయి. నెట్‌వర్కింగ్, ఈవెంట్స్, జీవనశైలి కోసం సహకార లాంజ్, బాల్కనీ డెక్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో 2025 క్యూ1లో 1.82 మిలియన్ చదరపు అడుగుల నికర కార్యాలయ స్వీకరణ నమోదై, గత ఏడాది కంటే రెట్టింపు పెరుగుదలతో సౌకర్యవంతమైన వర్క్‌స్పేస్‌లకు డిమాండ్ పెరిగింది. సింబియాంట్ గ్రూప్ మద్దతుతో ఆఫీక్స్ బెంగళూరు, చెన్నై, ముంబై, పూణేలో విస్తరించి ఈ సంవత్సరం అంతర్జాతీయంగా కార్యకలాపాలు ప్రారంభించే ప్రణాళికతో ఉంది. సహ వ్యవస్థాపకులు దేవాంషికా బాజ్‌పాయ్, మాన్వికా గోపతి మాట్లాడుతూ, డిజైన్, సేవ, సాంకేతికత మేళవింపుతో ఆధునిక నిపుణులకు సరిపోయే వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యం అని పేర్కొన్నారు. ఆఫీక్స్ సరళమైన సభ్యత్వాలు, హాస్పిటాలిటీ-గ్రేడ్ సేవలతో లగ్జరీ ఉత్పాదకత ప్రదేశంగా ఉండేందుకు కృషి చేస్తోంది.

# సామాజిక సేవా రత్న..మేరీ మాదిగ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవ రత్న,బీ దళిత రత్న అవార్డు ల ఉత్సవం జరిగింది. ఉద్యమ నేత మేరీ మాదిగకు సామాజిక సేవా రత్న అవార్డు ప్రధానం చేశారు.మేరీ మాదిగ నా ఉద్యమ అనుభవాలను తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవ రత్న అవార్డు ను అందుకున్నా ఎమ్ఆర్పీయస్ ఫౌండర్ , మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాష్ట్రఆద్యక్షురాలిగా తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు గా మాదిగ జాతి హక్కులు సాధించ ఒక మహిళగా ఆరునెలలు వరంగల్ సెంట్రల్ జైలు చేసి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం ఖమ్మం జిల్లా కోర్టుకు హైదరాబాదు తార్నాక నుండి అటెండ్ అయి

పాలడుగు మేరీ మాదిగ గా నరక యాతన అనుభవించింది తన

తోటి దండోరా ఉద్యమములో 1998, ఏప్రిల్ 22 నాడు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రం లో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడీ లు మొట్టమొదటగా ఏకగ్రీవ తీర్మానం అయి మాదిగ జాతి హక్కుల సాధన కోసం చావు దెబ్బలు తిన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ , పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనిత లకు మరియు దండోరా ఉద్యమములో నాతోపాటు 1994 నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమములో పోరుచేసిన నాయకురాలు లు , దేవని సుగుణ మాదిగ ,కందుల ధన లక్ష్మీ మాదిగ లకు ,ఈతరం మాదిగ నాయకురాలు లు ,బాణాల లావణ్య ,బొజ్జ ప్రణతి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని నాయకురాళ్లకు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి గౌరవించారు. ఈ రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లైన మహనీయుల ఉచ్చవాల కమిటీ రాష్ట్ర చైర్మన్2025 బీతెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ కి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల్ల విజయ్ కుమార్ కి సీనియర్ మాదిగ జాతి రాష్ట్ర నాయకులు రాజలింగం, తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణాలతో సురక్షితమైన ప్రయాణము : ఎమ్మెల్యే



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చిన్నపాటి వర్షాలకు సైతం పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని, దీంతో ప్రయాణీకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వరదముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కల్వర్టు పనులను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తెలిపారు. మంగళవారం 132 జీడిమెట్ల డివిజన్ వెంకన్న హిల్స్-2 కాలనీలో నూతనంగా నిర్మించిన కల్వర్టును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో అకాల వర్షాలతో ముంపుకు గురవడాన్ని తగ్గిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం కాలువలలో రిటర్నింగ్ వాల్ నిర్మాణంతోపాటు కలవట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల రక్షణ సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ వాల్, కల్వర్టుల నిర్మాణంతో కుత్బుల్లాపూర్‌ను ముురుగునీరు రహిత నియోజకవర్గంవైవుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కుంట వేణు, ఆటో బలరాం, నారాయణ, డీజే రమేష్, సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు నరహరి, లక్ష్మణా చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి, వెంకన్న హిల్స్-2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జయం చారి, ఉపాధ్యక్షులు ఏ.ఎల్. నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కోశాధికారి రాజేందర్, సభ్యులు శ్రీనివాస్, పిచ్చయ్య, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన్న, ఫణి, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ స్వయం ఉపాధి టైలరింగ్లో శిక్షణ పొందిన మైనారిటీ విద్యార్థులకు కుట్టు మిషన్, ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాస్ రావు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ నవీన్ కుమార్ రెడ్డి లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద మైనారిటీ జీవితాల్లో వెలుగులు నింపే విధం గా ప్రభుత్వం చేయూతనిస్తున్నదని ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సా యం తో ఆర్థికంగా బలోపేతమై ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభు త్వం కృషి చేస్తున్నదని అన్నారు.మరిన్ని మహిళలు శిక్షణ పొందేందుకు కొత్త కేంద్రాలను ప్రారంభించనున్నాం. ఉపాధి కల్పన మా ప్రాధాన్యమైంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఎజిఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. మంగళవారం ఆమె, వాటర్ వర్క్స ఎండి అశోక్ రెడ్డి ని కలిసి డివిజన్ లోని వివిధ కాలనీలలో చేపట్టా ల్సిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలను వివరించారు. నిధులు సాంక్షన్ అయిన పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె కోరారు. దీనికి జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూ లంగా స్పందించారని, త్వరలోనే ఆయా పనులు ప్రారంభిస్తామని చెప్పారని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ ఇంచార్జ వజ్రేష్ యాదవ్, ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, రావుల వెంకటేశ్వర్ రెడ్డి,సుజాత నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గుల్జార్‌హౌజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది చనిపోవడం ఎంతో బాధకరం : చైర్‌పర్సన్ కె. సీతా దయాకర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 18వ తేదిన చార్మినార్ ప్రాంతంలోని గుల్జార్‌హౌస్‌వద్ద జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది చనిపోయవడం ఎంతో బాధకరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అగ్ని ప్రమాద సంఘటన జరిగిన ప్రాంతాన్ని కమీషన్ సభ్యులతోకల్సి ఆమె సందర్శించి,జరిగిన సంఘటన చాలా బాధకరమన్నారు. సంఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ సంఘటన రాష్ట్రంతోపాటు యావత్ భారతదేశాన్ని కలిచివేసిందన్నారు. ఈ విషాదంలో అమాయక పిల్లలను కోల్పోవడం హృదయ విదారకరమని,భవిష్యత్తులో ఇటువంటి అగ్ని ప్రమాదాలను నివారించడానికి నివారణ యంత్రాంగాల ప్రాముఖ్యతను చైర్‌పర్సన్ నొక్కి చెప్పారు. పిల్లల హక్కులు వారి శ్రేయస్సును కాపాడడానికి కమీషన్ తమ వంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కంచెర్ల వందన గౌడ్,మారిపల్లి చందనా,బి. ఆపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్,బి. వచన్‌కుమార్,డి.సి.పి.ఓ. శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డి సన్స్ పటోలా వస్త్ర ప్రదర్శన ప్రారంభం

### బంజారాహిల్స్‌లో ప్రారంభించిన సామాజిక వేత్త ఏనుగు శైలజా రెడ్డి





హైదరాబాద్, మేజర్‌న్యూస్: బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన నగర సామాజిక వేత్త సామాజిక వేత్త ఏనుగు శైలజా రెడ్డి ప్రారంభించారు. విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు సందర్శించి, మరింత ప్రోత్సహించాలని సామాజిక వేత్త ఏనుగు శైలజా రెడ్డి కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ నెల 24 తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, బనారసి, చందేరి, కాశ్మీరీ నేత వస్త్రాలు, జరీ కోట, మహేశ్వరి, గద్వాల్, ఇక్కత్, తుస్సార్ కాంత, కంచి పట్టు, లక్నోవి సూట్లు, అజ్రక్ సూట్లు, డ్రెస్ మెటీరియల్‌లు, బెడ్‌షీట్లు, ఆభరణాలు వంటి 10 వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని వివరించారు.

## ఘనంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 19వ వార్షికోత్సవం



కాప్రా, మేజర్ న్యూస్: స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్థాపించి 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంగళవారం ఎ ఎస్ రావు నగర్ లోని బ్రాంచ్ కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జోనల్ హెడ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్లు, ఏజెంట్లు, సిబ్బ ంది హాజరైనారు. ఈ సంద ర్భంగా బ్రాంచ్ హెడ్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా స్టార్ హెల్త్ కు విశేష స్పందన లభి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ హెడ్ కె బి బి. శ్రీనివాస్,యుగంధర్, ట్రైనింగ్ ఇంచార్జీ రియాజ్, బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ మంగళవారం నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం రోజున వైభవంగా ప్రారంభమైంది. ఉదయం మంగళ వాయిద్యలతో విగ్రహాలను ఊరేగింపుగా యాగశాలకు తీసుకోవచ్చారు. అనంతరం ద్వజా రోహణ కార్యక్రమం నిర్వహించారు. గణపతి, గౌరీ పూజ, పుణ్యాహ వచనం, రక్ష బంధనం, అఖండ దీపారాధన, పంచ చర్య పంచ పాలిక, నవగ్రహ, మాతృాఎక, సర్వతో భద్ర మండల, చతుసస్తియోగిని మండల ఆరాధన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, విగ్రహ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో మంటప ఆరాధనలు, గణపతి హోమం, దుర్గాసూక్త మన్యశుక్త, రుదద్రహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజు ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్,మల్లేష్ గౌడ్, చింతల రాజు ,శివరాత్రి బిక్షపతి, శివరాత్రి మల్లేష్, పల్లవు యాదయ్య, ఇరగదిండ్ల నర్సింలు, ఇరుగదిల్ల రవి, పల్లవు మధుకర్, కుంచం రమేష్, పల్లవు వీరయ్య, ఇరుగ దిండ్ల శేఖర్, ఇరుగదిండ్ల నాగరాజు, ఇరుగదిండ్ల పరశురాం ,ఇరగ దిండ్ల యాదగిరి,వరి కుప్పల కృాఎష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రణామి సేవా సమితీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ భగవాన్ దేవాలయాని శంకుస్థాపన

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ డివిజన్ పైప్ లైన్ రోడ్డులో శ్రీ కృాఎష్ణ ప్రణామి సేవా సమితీ ఆధ్వర్యంలో డాక్టర్ సదానంద్ జీ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృాఎష్ణ భగవాన్ దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడు, అది నిన్ను కాపాడుతుందని ప్రపంచానికి చాటిన దైవం శ్రీకృాఎష్ణుడని, భగవద్గీత అనేది ఒక ఇతిహాసం మాత్రమే కాదని, మానవుని జీవన విధానానికి మార్గదర్శిక, భగవద్గీత పఠనం ద్వారా మనలోని చెడును తొలగించుకొని సన్మార్గం వైపు జీవన విధానం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, మాధవ రెడ్డి, సుమేర్ సింగ్, దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్ మిట్టల్, ఉపాధ్యక్షులు రాంనారాయణ జీ మిట్టల్, ప్రధాన కార్యదర్శి గణేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్, కోశాధికారి చేతన్ శర్మ,



ముఖ్య సలహాదారులు జోగి రామ్ జి అగర్వాల్, రాజీవ్ అగర్వాల్, సవర్మాల్ అగర్వాల్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై కమీషనర్‌కు కార్మిక సంఘం వినతి పత్రం - అద్యక్షుడు కే ప్రకాష్

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




హైదరాబాద్ సిటీ మేజర్ న్యూస్; భాగ్యనగర్ మునిసిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ కన్నన్ ను మర్యాద పూర్వకంగా కలసి సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గత 2ఏళ్లుగా 4వ తరగతి ఉద్యోగులకు రావల్సిన కొబ్బరి నూనె, చెప్పులు, సబ్బులు, దుస్తులు, చీరలు, టవల్స్ సీజనల్ డ్రెస్సెస్ రావడం లేదని తెలిపారు. సానిటరీ జవాన్ల పోస్టుల నుండి ఏఎంసీ పోస్టుల వరకు ప్రమోషన్లను కల్పించాలని కోరినట్లు తెలిపారు. 4వ తరగతి ఉద్యోగులందరికీ బీఎల్ఓ విధులకు మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగిందని. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి మాత్రమే బీఎల్ఓలు బాధ్యతలను అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కమీషనర్ చెప్పారని పేర్కొన్నారు. అన్ని విషయాలను వున్న కమీషనర్ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, జనరల్ సెక్రటరీ అష్రఫ్, వైస్ ప్రెసిడెంట్ బస్వన్న, శ్రవణ్, ఖైరతాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణం పాల్గొన్నారు.

# ప్రజలను మోసగిస్తున్న ముగ్గురు చీటర్లను అరెస్టు చేసిన సి.సి.ఎస్. పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటి డాక్యుమెంట్లు పెట్టుకుని బ్యాంకులద్వారా తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తానంటూ అమాయకులను మోసగించి, తీసుకున్న డాక్యుమెంట్లను ఇతరులకు అమ్ముతున్న ముగ్గురు ఘరానా మోసగాళ్ళను నగర సి.సి.ఎస్. పోలీసులు అరెస్టు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఏ-1 జబ్బార్ ఖాన్ మున్నీఖాన్ (36),ఏ-2 ఖురేషి జావేద్ హబీబ్‌సాబ్(49),ఏ-3 సద్దాం హబీబ్ సాబ్ ఖురేషి (34)లుకల్సి ఒక సిండికేట్‌గా ఏర్పడి,అమాయకులకు బ్యాంకులద్వారా రుణాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి, వారికి సంబంధించిన సేల్ డీడ్ పత్రాలను ఇతరులకు బదిలీచేసి,అమాయకులను నిండా మోసగిస్తున్నారు. మీ సిబిల్ స్కోర్ సరిగ్గాలేదని, మీ ఆస్తిని తమ సంస్థ పేరిట రాసిఇస్తే,అధికంగా రుణాలను ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మబలికి,వారి ఆస్తులను తమ పేరిట చేసుకుని,బ్యాంకులద్వారా రుణాలను తీసుకుని,ఈ.ఎం.ఐ.లను కట్టకపోతే,బ్యాంకులు ,ఇంటిని ఆక్షన్ చేసేందుకు రాగా, ఒక్కసారిగా బాధితులు తాము వారి చేతిలో నిండా మోసపోయామంటూ,సి.సి.ఎస్. పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అమాయకులను నిండా మోసగిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు.ఈ కేసును సి.సి.ఎస్. ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ డి. బిక్షపతి ఆధ్వర్యంలో టీమ్ పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇచ్చామని చేతులు ఎత్తేశారు

సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో గత చాలా ఏళ్లుగా జోన్ -6 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా 20 మందికి పదోన్నతిని కల్పించినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు తగిన ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, ఇటీవలే ఇందులో కేవలం ఒక వ్యక్తికే ఎస్.ఆర్.ఓ.జాయింట్-2గా పదోన్నతి ఇచ్చి ఉన్నతాధికారులు చేతులుదులుపుతున్నట్లు తెలిసింది. అయినా పదోన్నతులు కల్పిస్తున్నట్లు గొప్పగా ప్రకటన చేయడం, ఆ తర్వాత చేతులు ఏత్తివేయడం ఏంతవరకు సమంజసమని పదోన్నతికి నోచుకోని సీనియర్ అసిస్టెంట్లు వాపోతున్నారు. తామేమి పాపం చేసినట్లు,తమకు న్యాయం రావల్సిన పదోన్నతి,ఆలస్యం అయినప్పటికి, తిరిగి, 20 మంది సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2 పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించి, వారిని మరింత నిరాశకు గురిచేశారు. తమకు ఏప్పుడెప్పుడా పదోన్నతి లభిస్తుందోనంటూ ఏదురుచూసిన 20 మంది సీనియర్ అసిస్టెంట్లకు తిరిగి నిరాశే ఏదురైంది. పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించడం ఏంది.... ఆ తర్వాత కేవలం ఒకరికే పదోన్నతి కల్పించడంలో ఏదో మతలబు దాగిఉందనే విమర్శలు సంబంధిత శాఖ ఉద్యోగుల్లో వినవస్తున్నాయి. అయినా ఓవైపు పదోన్నతులు ఇస్తున్నట్లు ప్రకటించడం.... మరోవైపు ఇందులో కేవలం ఒకే ఒక్కరికి పదోన్నతి కల్పించి, చేతులు దులుపుకోవడంతో అందరు తీవ్ర షాక్‌కు గురిఅయ్యారు. పిల్లలను పాఠశాల-కళాశాలల్లో చేర్పించడంలో తికమకపడుతున్న పదోన్నతి పొంది నిరాశకు గురిఅయిన సీనియర్ అసిస్టెంట్లు..... తమకు ఈసారి పదోన్నతి లభించడం ఖాయం అవుతుందనే గొప్ప విశ్వాసంతో,గత రెండు నెలలనుంచి పదోన్నతికోసం ఏదురుచూస్తున్న సీనియర్ అసిస్టెంట్లు తమ పిల్లలను పాఠశాల,కళాశాలల్లో చేర్పించేందుకు తికమకపడుతున్నారు. ఒకవేళ తమకు పదోన్నతి కల్పిస్తే, జోన్-6లోని ఏ జిల్లాల్లో తమకు పదోన్నతి పోస్టింగ్ కేటాయిస్తారనే నమ్మకంతో, సీనియర్ అసిస్టెంట్లు గత రెండు నెలలుగా తమ పిల్లలను ఏ పాఠశాల్లోగాని,ఏ కళాశాలల్లోగాని చేర్పించకుండా ప్రేక్షకపాత్రను పోషించారు. అయితే ఆకస్మాత్తుగా ఈనెల 3వ తేదిన న్యాక్‌లో పదోన్నతి ఆర్డర్ కాపీలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారులు తగిన ప్రకటనను పత్రికలకు తగిన సమాచారాన్ని పంపారు. తీరా చూస్తే, ఆరోజు 20 మందికి ఎస్.ఆర్.ఓ.జాయింట్-2 గా పదోన్నతి ఆర్డర్ కాపీలను ఇవ్వవల్సి ఉండగా, కేవలం ఆ రోజు ఒకరికే పదోన్నతి ఆర్డర్ కాపీని అందజేసినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. దీంతో ఒక్కసారిగా పదోన్నతి ఆర్డర్ కాపీని అందుకోడానికి విచ్చేసిన మరో 19 మంది నిండా షాక్‌కు గురిఅయ్యారు. వాస్తవానికి 2025 డిసెంబర్‌లోగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలోనున్న అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు బహిరంగంగా ప్రకటించినప్పటికి,అంతా వట్టిమాటలే అని తేలిపోయిందనే విమర్శలు ఉద్యోగుల్లో వినవస్తున్నాయి. ఏట్టకేలకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా పదోన్నతి కల్పిస్తున్నట్లు ప్రకటించి,చివరి నిమిషంలో పదోన్నతి కల్పించిన ఆర్డర్ కాపీలు అందించకపోవడంతో,తిరిగి సీనియర్ అసిస్టెంట్ల అధికారుల పిల్లల ఉన్నత చదువులు అంతా ఆగమ్యగోచరంగా తయారయింది. తమకు న్యాయంగా వచ్చిన పదోన్నతులు నోటికాడికివచ్చినట్లే వచ్చి, జారిపోవడంతో,వారు తీవ్ర మనోవ్యధకు గురిఅవుతున్నారు. ఏంటి ఈ పరీక్ష తమకేనా.... తామేమి పాపం చేశామని.... ఏన్నో ఏళ్లుగా పదోన్నతికికోసం ఏదురుచూస్తున్న తమకు, ఆకస్మాత్తుగా పదోన్నతి వచ్చినట్లువచ్చి,చేతినుంచి జారీపోవడంపట్ల వారు తీవ్ర నిరాశకు గురిఅయితున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్న రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో విధులు నిర్వహిస్తూ,గత ఏన్నో ఏళ్ళుగా పదోన్నతికోసం ఏదురుచూస్తున్న సీనియర్ అసిస్టెంట్లను ఎస్.ఆర్.ఓ.జాయింట్-2 పదోన్నతిని కల్పించి, ఆదుకోవల్సిన పూర్తి బాధ్యత ఆ శాఖకు చెందిన ప్రిన్సిపల్ సెక్రెటరి,కమీషనర్‌మీదే ఉంది. ఈ విషయంలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఏలాంటి నిర్ణయం తీసుకుని,పదోన్నతిని కల్పించిన లిస్టులోనున్న 19 మంది సీనియర్ అసిస్టెంట్లకు ఎస్.ఆర్.ఓ. జాయింట్-2గా పదోన్నతి కల్పించడంలో ఏలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఏదురుచూడాలి.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునీ మంగళవారం వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసిన తెలుగు యువత రాష్ట్ర నాయకుడు సాయి నాగార్జున. **కాప్రా, మేజర్ న్యూస్:**

# రైతు చట్టాలు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటియుసి ఎల్బీనగర్ నియోజకవర్గం, హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో నియోజకవ ర్గం అధ్యక్షులు బోయపల్లి రాములుగౌడ్ అధ్యక్షతన వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కామ్రేడ్ సామిడి శేఖర్‌రెడ్డి హాజరై దేశంలో 105 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఏఐటియుసి, సంపూర్ణ దేశ స్వాతంత్ర్యంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాల ద్వారా సాధించిన 42 కార్మిక చట్టాలను, కేంద్రంలోని నరేంద్రమోఢీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు లాభదాయకంగా మారుస్తూ వాటిలో 28 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిన విధానం కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉందని విమర్శించారు. ముఖ్యంగా కార్మికులు సాధించకున్న 8 గంటల పని విధానం విధించడం తగదన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు రైతులే గిట్టుబాటు ధరలను నిర్ణయించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్టు ఔజ్ సోర్సింగ్ రంగంలో పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, పేషెంట్ కేర్, హౌజ్ కీపింగ్, నర్సులు, ఆశా, 2 ఎన్‌ఎమ్‌ఎలు, అంగన్‌వాడీ,మధ్నాహ్న భోజనం, గ్రామ సఫాయి, మున్సిపల్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్లాను యాధావిధిగా కొనసాగించాలని సామిడి శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రోజు వారీ వేతనం 6 వందలు చెల్లించాలని అలాగే కాంట్రాక్ట్ దారులు కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ ప్రతి నెలా అకౌంట్‌లో జమ చేయకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కార్మికులకు నష్ట పరహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వామపక్ష కార్మిక సంఘాల డిమాండ్లు జూలై లోపల పరిష్కరించకపోతే జూలై 9న దేశ వ్యాప్తంగా భారత్ బంద్ నిర్వహించనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమావత్ సుక్రు, సిపిఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి ఎస్. శ్రీదేవి, సహాయ కార్యదర్శి మఠ్రి శోభన్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. సుజాత, మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యురాలు భాగ్యమ్మ, బిఓసి రాష్ట్ర సమితి సభ్యులు ఎం. కృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి జి. నాగరాజు, శ్రీను, కిరణ్, జ్యోతి, మంగ, జయంత్, అంకన్న, క్రిష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతీ వ్యక్తి తనవుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని, నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్ నాయక్ చౌహన్ వుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ రాంచందర్ నాయక్ చౌహన్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి కులదైవం సేవాలాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం డాక్టర్ సరోజినీ నాయుడు పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, లింగాల గంగాధర్, ఎస్పీ నాయక్, మౌలేశ్వర రావు, ప్రభాకర్ రెడ్డి, అల్లాడి మహేష్, బాలకృాఎష్ణ, లక్ష్మణ్, శ్రీనివాసరాజు (మీసాల రాజు), ప్రశాంత్ రెడ్డి, శివ నాగరాజు యాదవ్, రమ, సరిత రెడ్డి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి : ఎం .చంద్రశేఖర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికుల, కర్షకులను ఇబ్బందులకు గురి చేస్తుందని, కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం .చంద్రశేఖర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలువులో భాగంగా మంగళవారం బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా బొల్లారం చౌరస్తాలో బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం .చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్పొరేటీకరణ, మతోన్మాద విధానాలను త్రిప్పి కొట్టే దానికి కార్మికవర్గం సమాయత్తం కావాలని పిలువునిచ్చారు. కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్ అమలు చేయాలన్నారు. కనీస పెన్షన్ రూ.9000 నిర్ణయించాలని, పాత పెన్షన్ విధానాన్ని వునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ పరిశ్రమల వేతనాలను సవరించి అమలు చేయాలని కోరారు. మే 20 ఈరోజు జరగవలసిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు జులై 9వ తేదీన జరపాలని నిర్ణయించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదన్న ,ప్రవీణ్, మాణిక్యం, పార్వతి, చాందిని, మాలతి, లక్ష్మి, కుమారి, మాధురి, తారా దేవి, ఈశ్వరీ, వెంకటమ్మ, బాచుపల్లి బొల్లారం ఏరియా ఏఐసిటియు నాయకులు డి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# 10 శాతం తగ్గించటం కాదు... పెంచిన మెట్రో ఛార్జీలను మొత్తం రద్దు చేయాలి : పి.సత్యం




కాప్రా, మేజర్ న్యూస్: ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను 10 శాతం తగ్గించటం కాదు మొత్తం పెంపునే రద్దు చేయాలని సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. ఇటీవల భారీగా పెంచిన మెట్రో ఛార్జీలలో 10 శాతం తగ్గిస్తున్నామన్న మెట్రో యాజ మాన్యం ప్రకటనను ఆహ్వాని స్తూనే, మొత్తం పెంచిన చార్జీలని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు మోపటం సరైనది కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని పెంచిన మెట్రో ఛార్జీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గంజాయిని అక్రమంగా అమ్ముతున్న ఐదుగురు ఘరానా నిందితులను అరెస్టు చేసిన సి.సి.ఎస్. పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర స్పెషనల్ జోనల్ క్రైమ్ సి.సి.ఎస్. పోలీసులు ప్రత్యేకంగా అబిడ్స్ పోలీసులతోకల్సి గంజాయిని అమ్ముతున్న ఐదుగురు నిందితులను అరెస్టుచేసివారినుంచి 21కిలోల గంజాయి,ఐదు సెల్‌పోన్లు,మారుతి సుజుకి కారును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....సయ్యద్ సయీద్ హుస్సేన్ (39),అమీర్ ఖాన్ (31),ఫరూఖ్‌ఖాన్ (27),మహ్మద్ గౌస్ (40),మహ్మద్ ఆజం ఖాన్ (27)లుకల్సి గుట్టుచప్పుడుగా గంజాయిని తెలిసినవారికి అమ్ముతుంటారు. ఇందులో సయ్యద్ సయీద్ హుస్సేన్ పేరుమోసిన క్రిమినల్,ఇతనిమీద 250 క్రిమినల్ కేసులు మూడు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో స్నాచింగ్,దొంగతన,డకాయిట్,బాడీలీ ఆఫెన్స్ పి.డి. యాక్టువంటి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారంమేరకు అబిడ్స్ పోలీసులతోకల్సి ముగ్గురు ఘరానా నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 21కిలోల గంజాయి, సెల్‌ఫోన్లు,మారుతి కారును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. బిక్షపతి బృందం ఆధ్వర్యంలో అబిడ్స్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవికి అనేది ప్రజా సేవ చేయడానికి దేవుడు ఇచ్చిన అవకాశం




హయత్ నగర్, మేజర్ న్యూస్: పదవి అనేది ప్రజా సేవ చేయడానికి దేవుడు ఇచ్చిన వరం అని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మన్సూరాబాద్ డివిజన్లోని రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అహల్య బాయ్ హోల్కర్ గారి 300వ జయంతి వేడుకలు భాగంగా జిల్లా జయంతి వేడుకల కన్వీనర్, కార్పొరేటర్, నందికొండ గీత రెడ్డి కొ-కన్వీనర్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అహల్య భాయి హోల్కర్ పేదల కోసం అన్నదానశాలలు, ఆశ్రమాలు, నీటి తొట్లు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించి,ద్వారక, కాశీ, గయా వంటి పుణ్యక్షేత్రాల్లో గుడులు, ఘాట్లు నిర్మించి అహల్య భాయి తన మేధస్సు, దయతో ప్రజల హృాఎదయాల్లో నిలిచిపోయారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, డివిజన్ ముఖ్యస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.